RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 233 పేజీలు - 08 ఆదివారం 19 జులై 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# 'విక్రమ్-1'ప్రయోగం విజయవంతం





భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం

స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం

తొలుత ఇంధన ప్రక్రియలో సాంకేతిక లోపం

అరగంటలోపే సరిదిద్ది పూర్తి చేసిన షార్

ప్రైవేట్ రంగంలో తొలి రాకెట్ కావడంతో సర్వత్రా హర్షం

ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు

2లో.

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన



72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను ప్రకటించిన కేంద్రం

ఉత్తమ నటులుగా మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్.. ఉత్తమ నటిగా యామి గౌతమ్

తెలుగులో పలు విభాగాల్లో సత్తా చాటిన 'పుష్ప 2', 'ఖల్కి', 'కమిటీ కుర్రోళ్లు'

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా 'ఆర్టికల్ 370', ఉత్తమ వినోదాత్మక చిత్రంగా 'ఖల్కి'

ఉత్తమ దర్శకుడిగా 'అమరన్' చిత్రానికి రాజ్ కుమార్ పెరియసామి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 18:** 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు చిత్రాలు అదరగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ వివిధ కేటగిరీల్లో పలు తెలుగు చిత్రాలకు అవార్డులు దక్కాయి. ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అంతేకాదు, ఉత్తమ మేకప్ విభాగంలోనూ అవార్డు వరించింది. కొత్త నటులతో దర్శకుడు యదువంశీ రూపొందించి ఈ చిత్రానికి మెగా డాటర్ మిగతా 2లో...

# గోదావరిలో విషాదం..

చేపలు పట్టేందుకు వెళ్లి ఐదుగురు గిరిజనుల మృతి



చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

పోలవరం జిల్లా ఎటపాక లో విషాదకర ఘటన

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న చంద్రబాబు

ఈ ఉదంతం కలచివేసిందన్న పవన్

**తొలి అక్షరం/పోలవరం జూలై 18:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు స్థానికులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు ఇలా మృత్యువాత పడటం అత్యంత విచారకరమని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మిగతా 2లో...

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు



జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ

కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా

ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయి

తెలంగాణలో లూటీ జరుగుతోంది

మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది

చాయ్ పే చర్చాను మరచిన రాహుల్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 18:** ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది మిగతా 2లో...

# సోనమ్ వాంగ్ చుక్ నిరాహారదీక్ష భగ్నం

హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం

సప్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స



2లో.

# ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం



ప్రజల ప్రాణాలతో చెలగామడితే కఠిన చర్యలు

ప్రపంచ దేశాల్లో అమలవుతున్న విధానాలపై అధ్యయనం

సేంద్రియ ఉత్పత్తుల పేరుతో విచ్చలవిడిగా అమ్మకాలు

వాటి స్వచ్ఛతపైనా ఇకనుంచి పరిశీలిన

అసెంబ్లీలో చర్చించి సమగ్ర చట్టం రూపకల్పన

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 18:** ఆహార, ఔషధాల కల్తీని నిరోధించేందుకు కఠిన చట్టం రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు, ఆహార పదార్థాల కల్తీ వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. మిగతా 2లో...

# పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ పరామర్శ

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్ జూలై 18:** కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.

# అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్




దొరల గడీల ముందు మోకరిల్లని కవి అందెశ్రీ -వేల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లతో కులకుతున్న నేతలు

నేనున్నంత వరకు బిఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల -నిరుద్యోగులను మోసం చేసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు

అందెశ్రీ స్మృతివనం శంకుస్థాపనలో సిఎం రేవంత్ విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై 18:** దొరల గడీల ముందు మోకరిల్లనని ధైర్యంగా చెప్పిన కవి అందెశ్రీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవిగా, గాయకుడిగా తెలంగాణ సమాజానికి సుపరిచితులైన ఆయన.. తనకు ఆత్మబంధువని చెప్పారు. ఆయన జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఘట్‌కేసర్‌లో 'అందెశ్రీ స్మృతివనం' నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అందెశ్రీని ఆనాటి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజా గాయకుడు గద్దర్‌ను కూడా ప్రగతిభవన్ గేటు మిగతా 2లో...

# అందెశ్రీని, గద్దర్‌ను అవమానించిన కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి**

ఎదుట ఎర్రటి ఎండలో నిలబెట్టారని విమర్శించారు. వారిద్దరన్నీ అవమానించినప్పుడే దొరలను సాగనంపాలని జనం నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సీఎం, ఆయన తనకు ఆత్మబంధువని, కుటుంబ సభ్యుడిగా, పెద్దన్నగా భావించానని అన్నారు. అందెశ్రీ పాటలు లక్షలాది మందిలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాయని, తనలోనూ ఉద్యమ చైతన్యాన్ని రగిలించాయని పేర్కొన్నారు. గడీల ముందు మోకరిల్లనని చెప్పిన కవి అందెశ్రీ ఎప్పుడూ దొరల గడప తొక్కలేదని, ఆయన గానంలో గొప్పతనం, సమాజానికి మార్గనిర్దేశం చేసే శక్తి ఉందన్నారు. ఒకప్పుడు నిర్బంధానికి గురైన అందెశ్రీ పాటే నేడు తెలంగాణ రాష్ట్ర గీతంగా మారడం చారిత్రక విషయమని చెప్పారు. ఆనాటి ప్రభుత్వం అందెశ్రీని అవమానించిందని, అలాగే ప్రజాకవి గద్దర్‌ను ప్రగతిభవన్ ఎదుట ఎండలో నిలబెట్టిన ఘటనను కూడా సీఎం గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించి నిజంగా ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్లు లీక్ చేయడం ద్వారా కోట్లు



సంపాదించారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులకే ఉద్యోగాలు, పదవులు కట్టబెట్టారని, కష్టపడి చదివిన నిరుద్యోగులను నిరాశపరిచారని విమర్శించారు. గతంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలను ప్రస్తావించిన సీఎం, తెలంగాణను శవాలమయంగా మార్చింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 70 వేల ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్న ఆయన, గత ప్రభుత్వం రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చి ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని ప్రతిపక్ష నేతలు నిస్సిగ్గుగా చెబుతున్నారని సీఎం మండిపడ్డారు. నిరుద్యోగులు, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా? 16 ఏళ్ల తర్వాత.. మేం అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించాం. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలిచ్చాం. తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ ఉద్యోగ నియామక పత్రాలిచ్చాం. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం శ్రీమంతుల్ని చేసింది. అలాంటి రాష్ట్రానికి వాళ్లు తిరిగి ఏమిచ్చారు? ఉన్నదంతా దోచుకున్నారు. కేసీఆర్ 1000 ఎకరాల్లో, కేటీఆర్ 100 ఎకరాల్లో, హరీశ్‌రావు 50 ఎకరాల్లో, కవిత 25 ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు. మీరు
నిజాం రాజును మించిన ధనవంతులుగా ఎలా మారారు? కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అప్పుడే క్షమించారని అనుకుంటున్నారా? నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను. తెలంగాణను దోచుకోవాలని చూస్తే.. అందెశ్రీ మళ్లీ పాటై పుడతాడని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆహార కల్తీ నిరోధానికి పటిష్టమైన చట్టం

**మొదటిపేజీ తరువాయి**

ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు.. పండ్లు త్వరగా మగ్గేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండటంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, పురుగు మందులు ఎక్కువగా వాడటంతో పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకోవడానికి విదేశాలు నిరాకరిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో భారీ ధరలకు అమ్ముతున్నారని, అవి సేంద్రియ ఉత్పత్తులేనని నిర్ధరించేందుకు సరైన వ్యవస్థలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు.. ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. కల్తీలకు సంబంధించి సమాచార సేకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కల్తీల నిరోధానికి సంబంధించి ముందుగా క్యూర్ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టులో వచ్చే లోటుపాట్ల ఆధారంగా ముందుకు సాగాలని సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ క్రమంలో తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సమీక్షలో డిజిపి ఆనంద్, సిఎస్ సంజయ్ జాజు తదితరులు పాల్గొన్నారు.

# 'విక్రమ్-1'ప్రయోగం విజయవంతం

**తొలి అక్షరం/శ్రీహరికోట,జూలై 18:**

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. శ్రీహరికోట షార్ అంతరిక్ష కేంద్రం నుంచి చేపట్టిన ప్రయోగం విజయవంతం అయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ రూపొందించింది. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లు అయ్యింది. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన ప్రక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత తిరిగి రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు. స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది. ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్-ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు.
ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రకటన

**మొదటిపేజీ తరువాయి**

నిహారిక కొణిదెల నిర్మాతగా వ్యవహరించడం విశేషం. బాక్సాఫీస్‌తో పాటు ఓటీటీలోనూ అదరగొట్టిన ఈ మూవీ ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన చిత్రంగా వివిధ విభాగాల్లో మెరిసింది. ఇక నాగ్ అశ్విన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ'కి రెండు కేటగిరీల్లో అవార్డులను దక్కించుకుంది. అద్భుతమైన సెట్స్, విజువల్స్‌తో అలరించినందుకు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ అవార్డుతో పాటు, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. 'ఎంత గొప్పగా ఆడావు అన్నది ముఖ్యం కాదు.. ఎప్పుడు ఆపావన్నదే ముఖ్యం, 'ఒక్క రోజులో ఒక అరగంట నాకు నచ్చినట్టు గడవలేదు. దానికి జీవితాంతం ఏడుస్తూ కూర్చోలేను కదా' వంటి సంభాషణలతో అలరించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. ఇలాంటి అద్భుతమైన సంభాషణలను రాసి జీవిత సత్యాలెన్నో చెప్పిన దర్శకుడు వెంకీ అట్లూరి ఉత్తమ రచయితగా జాతీయ అవార్డు దక్కింది. మాస్‌నే కాదు, బాక్సాఫీస్‌ను ఓ ఊపు ఊపేసిన చిత్రం 'పుష్ప2'. ఇప్పుడు ఏకంగా రెండు జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. ఈ మూవీని ఆద్యంతం అలరించేలా తీర్చిదిద్దిన దర్శకుడు సుకుమార్ ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిత కేటగిరిలో అవార్డుకు ఎంపిక కాగా, ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా దీపాలి నూర్, సీతల్ శర్మలకు అవార్డు దక్కింది. చిన్న చిత్రం కాదు.. ప్రతి ఒక్కరి మనుసుల్ని హత్తుకునేంత పెద్ద చిత్రమనించింది '35- చిన్న కథ కాదు'. ఇప్పుడు జాతీయ అవార్డుల్లో ఉత్తమ బాలల చిత్రంతో పాటు, ఉత్తమ బాల నటుడిగా అరుణ్‌దేవ్ పోతుల అవార్డుకు ఎంపికయ్యారు.

# గోదావరిలో విషాదం..

**మొదటిపేజీ తరువాయి**

ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే చంద్రబాబు అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేశ్ అనే ఐదుగురు ఈ దుర్ఘటనలో మరణించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణమే అవసరమైన ఆర్థిక, నిత్యావసర సహాయ సహకారాలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఈ దారుణ ఉదంతం తనను తీవ్రంగా కలిచివేసిందనిపవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన పోలవరం జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ప్రభుత్వం తరఫున వారికి ఎలాంటి లోటు రాకుండా సహాయ చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ఈ ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆమె ఫోన్‌లో మాట్లాడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సాధారణంగా చేపల వేటకు వెళ్లే ప్రాంతంలో ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు తక్షణ ప్రభుత్వ సాయం అందేలా చూడాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేస్తూ... మృతుల కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.

# సోనమ్ వాంగ్ చుక్ నిరాహారదీక్ష భగ్నం

## హైకోర్టు ఆదేశాలతో పోలీసుల నిర్ణయం

## సప్దర్ జంగ్ ఆస్పత్రికి తరలించి చికిత్స

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూలై 18:** దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 21 రోజులుగా నిరాహారదీక్ష చేస్తోన్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శపోలీసులు బలవంతంగా శనివారం ఆసుపత్రికి తరలించారు. ఆయనకు తగిన వైద్యసహాయం అందించాలంటూ దిల్లీ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో నిరసన ప్రాంతం నుంచి పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో లోపాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో గత నెలాఖరులో దీక్ష ప్రారంభించగా.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆయన్ను సప్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. కోర్టు ఆదేశాల ప్రకారం వాంగ్‌చుక్‌ను తరలిస్తోన్న సమయంలో నిరసనకారులు అడ్డుకోవడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉంది. జంతర్‌మంతర్ వద్ద నిరసనకారులు శాంతియు తంగా వ్యవహరించా లని, వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని కోరుతున్నామని దిల్లీ పోలీసు లు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తన అనుమతి లేకుండా తన భర్తకు ఎలాంటి చికిత్సా అందించొద్దని వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె ఆంగ్మో డిమాండ్ చేశారు. ఆయన సప్దర్‌జంగ్ ఆసుపత్రిలో ఉన్నారు. నా అనుమతిలేకుండా చికిత్స ప్రారంభించవద్దు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రతిఒక్కరిని బాధ్యుల్ని చేస్తాను. ఆయన నిన్న బాగానే కనిపించారు. ఆసుపత్రికి తీసుకురావాల్సిన అవసరం లేదు. మా వైద్యుడి అనుమతి లేకుండా ఏ చికిత్సా అందించడానికి వీలు లేదు. అది మా హక్కు అని మీడియాతో మాట్లాడారు.


### వాంగ్‌చుక్ తరలింపుతో దీక్షకు దిగిన దీప్కే

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆసుపత్రికి తరలించడంతో ఈ ఉద్యమం ఆగిపోదని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. ఇక నుంచి తాను నిరవధిక నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించారు. ఈ రోజు నుంచి దీక్ష ప్రారంభిస్తున్నాను. వెనకడుగు వేయొద్దని మద్దతుదారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరు జంతర్‌మంతర్‌కు రావాలని కోరుతున్నాను. జులై 20న జరగాల్సిన పాదయాత్రను కొనసాగిస్తాం అని వెల్లడించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని వారాల క్రితం కాక్రోచ్ పార్టీ తొలుత దిల్లీలో నిరసనలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్ నిరాహార దీక్ష ప్రారంభించారు. జులై 20న పార్లమెంట్‌కు శాంతియుత మార్చ్ 'చలో సంసద్'ను నిర్వహించనున్నట్లు కాక్రోచ్ పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఆ రోజునే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం వాంగ్‌చుక్‌ను ఉంచిన సప్దర్‌జంగ్ ఆసుపత్రి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రకటన విడుదల చేశారు. నిరాహార దీక్ష కారణంగా ఆయన బలహీనపడ్డారు. డీహైడ్రేషన్‌కు గురయ్యారు. నిరంతర వైద్యపర్యవేక్షణ, చికిత్స అందిచాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

**మొదటిపేజీ తరువాయి**

అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిడ్డారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమాల్లో చావగొట్టిన వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. కాంగ్రెస్ అలవిగాని హామీలు నమ్మి తెలంగాణ యువత మోసపోయిందని అని తెలిపారు. 1952, 1969లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ యువత గుండెల్లో గుణపాలు నింపిందని గుర్తుచేశారు. వేలమంది యువత ప్రాణాలు తీసుకున్నా కాంగ్రెస్‌కు రక్తదాహం తీరడం లేదని అన్నారు. మన రక్తం పొలాల మీద చల్లాలని చిల్లరమాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతు, యూత్, మహిళ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఓటు కోసం కోటి



మోసాలు చేస్తున్న కాంగ్రెస్ తీరు దేశానికి తెలియాలన్నారు. రేపటి తెలంగాణ నిర్మాతలు మీరు.. భవిష్యత్ నిర్ణేతలు మీరే అని యువతను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అలాంటి యువతను కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని మండిపడ్డారు. మీకు జరిగిన మోసం, వంచనను గుర్తుచేసుకుని కాంగ్రెస్‌కు
బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సరిగ్గా 38 నెలల కింద ఇదే సరూర్ నగర్ స్టేడియం సాక్షిగా తెలంగాణ యువత దగా పడిందని తెలిపారు. నిరుద్యోగులను వంచించిన దగాకోరులు కాంగ్రెస్ నాయకులు అని పేర్కొన్నారు. హైకమాండ్ తరలివచ్చి మాయామశ్చీంద్ర కార్యక్రమం ఇక్కడ చేశారని ఎద్దేవా చేశారు. యూత్ డిక్లరేషన్ పేరిట దుర్మార్గమైన వాగ్దానాల వరద పాటించారని మండిపడ్డారు. పాత కేటుగాళ్లు.. కొత్త డూప్లికేట్లు వచ్చి యువతపై లేని ప్రేమను కనబరిచారని తెలిపారు. యూత్‌కు ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చారా అని నిలదీశారు. ప్రైవేటు కంపెనీల్లో 75 శాతం రిజర్వేషన్ వచ్చిందా అని అడిగారు. కాలేజీ విద్యార్థినులకు స్కూటీలు వచ్చాయా? యువతకు రూ.10లక్షల రుణాలు వచ్చాయా? ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వచ్చాయా? అని ప్రశ్నించారు. నాలుగు ట్రిపుల్‌ఐటీలు, మూడు యూనివర్సిటీలు వచ్చాయా? నెలకు రూ.4వేల భృతి వచ్చిందా? పదో తరగతిలో రూ.10వేలు, ఇంటర్ పాసైతే రూ.15వేలు వచ్చాయా? డిగ్రీ ఉత్తీర్ణులతై లక్ష వచ్చాయా? పీహెచ్‌డీ పాసైతే రూ.5లక్షలు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఇంత మోసానికి పాల్పడిన వారిని ఏమనాలో ఆలోచించాలని సూచించారు. దగుల్బాజీలా.. దోకేబాజ్‌లు అనాలో మీరే ఆలోచించాలన్నారు. జిత్తులమారి ముసలి నక్క కాంగ్రెస్ యువజనాన్ని తెలివిగా చిత్తు చేసిందని కేటీఆర్



విమర్శించారు. 60 ఏళ్లు నెత్తురు మరిగిన కాంగ్రెస్ యువతను ఎలా మోసం చేసిందో గుర్తించాలన్నారు. కాంగ్రెస్ మోసపు వలలో పడిపోయి గోసపడుతున్నారని తెలిపారు. 31 నెలలు గడిచాయి.. నిరుద్యోగులకు కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మాటతప్పి వంచించి, నమ్మించి నట్టేట ముంచి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. యువతరంతో పెట్టుకుంటే కొన్ని తరాలు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తాడూరు వెంకటేశం ఎన్నిక

**• సిల్వర్ శ్రీనివాస్ హర్షం, శుభాకాంక్షలు**



**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీ తాడూరు వెంకటేశం ఎన్నిక కావడం పట్ల చౌటుప్పల్ మండలం కుమ్మర సంఘం అధ్యక్షులు సిల్వర్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, తాడూరు వెంకటేశం నాయకత్వంలో జిల్లా కుమ్మర సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కుమ్మర సోదరుల ఐక్యతను మరింత పెంపొందిస్తూ, వారి సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక అభివృద్ధి కోసం ఆయన సమర్థవంతంగా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రతి సభ్యునికి అండగా నిలిచి, కుమ్మర వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరా రు. జిల్లా వ్యాప్తంగా సంఘ కార్యకలాపాలను మరింత విస్తరించి, కుమ్మర సామాజిక వర్గానికి గుర్తింపు తీసుకురావడంలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో శ్రీ తాడూరు వెంకటేశం మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో దీర్ఘకాలం ప్రజాసేవ చేస్తూ, సంఘానికి మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుతూ మరోసారి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా ఎల్ -నినో ప్రభావం అవగాహన కార్యక్రమం

**- మండల వ్యవసాయ అధికారి ఏ, నాగరాజు**






**తొలి అక్షరం/నెక్కొండ జూలై 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని ముదిగొండ గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత వాతావరణ మార్పులు ఎల్– నినో ప్రభావం వలన తక్కువ వర్షపాతం నమోదు ఉంటుందని, ప్రస్తుత వానకాలము లో వరి పంటకు బదులుగా తక్కువ నీటి వినియోగం కలిగిన వివిధ రకాల కూరగాయలు, మంచి మార్కెట్ డిమాండ్ ఉన్నటువంటి బంతి పూల సాగు, పొద్దుతిరుగుడు జొన్నలు, కందులు, ఆముదం ,బొబ్బర, వంటి పంటలను సాగు చేయాలని సూచించారు, పంట మార్పిడి లో భాగంగా గ్రామంలో రైతు శ్రీ ఎట్ల సత్తయ్య సాగు చేసిన సోయాబీన్ పంటను రైతులతో సందర్శించి పంట సాగు గూర్చి సోయాబీన్ పంట తక్కువ పెట్టుబడి తో , తక్కువ పంట సమయం కలిగి ఉండి అధిక దిగుబడి మరియు రైతుకు మంచి మార్కెట్ ధర లభించే పంట అని, ఈ పంట సాగు ద్వారా నేల భూసారం పెరుగునని రైతులకు వివరించటం జరిగింది. రాబోవు రోజుల్లో ఇట్టి పంట విస్తీర్ణం పెంచాలని రైతులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.నాగరాజు, గ్రామ సర్పంచ్ శ్రీ పున్నం రంగారెడ్డి గారు, ఏ ఇ వో కి. నవీన్ గ్రామ రైతులు జక్కుల ఏకాంబరం, ఎండి అంకూస్ , దామోదర్ రెడ్డి మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## 21రోజులు పనులు నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు బేఖాతరు!

**• గోపాలపురం ఊర చెరువులో రాత్రివేళ మొరం దందా**

**• ఒకేరోజు రూ.8 లక్షల మేర విక్రయం**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గోపాలపురం ఊర చెరువు పనులు నిలిపివేయాలని హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు బేఖాతరు అయ్యాయి.రాత్రివేళ యథేచ్ఛగా మొరం దందాకు తెరలేపారు. 21రోజులు పనులు నిలిపివేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.గోపాలపురం ఊర చెరువు పనులు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారని హైకోర్టును స్థానికులు ఆశ్రయించారు.పనుల్లో భాగంగా చెరువులోని సమాధులను తొలగించారని ఫిటిషన్లో పేర్కొన్నారు.చెరువు నుంచి అధిక మొత్తంలో మొరం దందా జరుగుతోందని తెలిపారు.బాధితులు దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలించి 21 రోజుల పాటు పనులను నిలిపివేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.చెరువులో ఎలాంటి పనులు చేయొద్దని,మొరం తరలించవద్దని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.తవ్వకాలు జరిపిన గోపాలపురం ఊర చెరువు రాత్రివేళ మొరం దందా స్థానిక ఓ కాంట్రాక్టర్ రాత్రివేళ మొరం దందాకు తెరలేపాడు.అర్ధరాత్రి చెరువులో 15 టిప్పర్లను సమకూర్చాడు.ఇక్కడి నుంచి న్యూ శాయంపేటలో జరుగుతున్న ఓ అపార్ట్మెంట్ నిర్మాణ పనులకు మొరం తరలించినట్లు స్థానికులు చెబుతున్నారు.ఒక్కో టిప్పర్ మొరాన్ని రూ.8 వేలకు విక్రయించినట్లు సమాచారం.ఆర్ధరాత్రి ఒకేరోజు రూ.8 లక్షల మేర మొరం అక్రమ వ్యాపారం జరిగినట్లు స్థానికులు చెప్పారు.అయితే ఈ వ్యవహారంలో రాజకీయ నాయకుల హస్తం కూడా ఉన్నట్లు ఆరోపణలున్నాయి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్**




**తొలి అక్షరం/నెక్కొండ జూలై 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని తోపనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆయిత వెంకన్న.. తల్లి ఆయిత ముత్తమ్మ, అదేవిధంగా వారితో పాటు అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వర్రె సాయిలు చనిపోగా.. విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, సీనియర్ లీడర్ కొమ్ము రమేష్ యాదవ్, మండల లీడర్లు కారింగుల సురేష్, ఈదునూరి వెంకన్న, పరామర్శించి , సానుభూతితో నివాళులు అర్పించారు, ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వెంకన్న, గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

**ఆందోళ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, మొక్కలు నాటిన సుర్వి యాదయ్య గౌడ్**

**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 18:** ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ ఆందోళ మైసమ్మ దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జగదీష్ రెడ్డి దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు సాధించాలని ప్రార్థించారు. అనంతరం సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం భారత రాష్ట్ర సమితి అధినేత కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని, అలాగే ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి గుంతకండ్ల జగదీష్ రెడ్డి మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టి జిల్లాను మరింత



అభివృద్ధి పథంలో నడిపించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.జగదీష్ రెడ్డి ప్రజల కోసం నిరంతరం కృషి చేసే నాయకుడని, ఆయనకు ప్రజల్లో విశేష ఆదరణ ఉందని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, ధర్మాజీగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సింహాద్రి, గుడిమల్కాపూర్ గ్రామ శాఖ





అధ్యక్షులు సిద్ధగొని శ్రీనివాస్, మండల నాయకులు గుండు లింగన్న గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, కత్తుల సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తేనే ఫైల్ కదులుతుంది. ప్రభుత్వ సర్వేయర్ ఉపేందర్

**స్థానిక తహసీల్దార్ వినోద్ కుమార్‌కు పిర్యాదు చేసిన మహేష్**

**తొలి అక్షరం/పెద్దవంగర జులై 18:** మండల ప్రభుత్వ సర్వేర్ ఉపేందర్ ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు ప్రభుత్వ నిబంధన ప్రకారం ఏప్లైన్ పిటిషన్ సంబంధిత మీసేవ కేంద్రంలో 330 రూ చెల్లిస్తే నాలుగు సర్వే నెంబర్లు హద్దులు కేటాయించాలి కానీ ప్రభుత్వ మండల సర్వే ఉపేందర్, ఎకరాని ఒక్క రేటు రైతు కొక్క రేట్ తీసుకుంటున్నాడు , అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నాడు . ఒక్కొక్క రైతు నుండి సుమారు పదివేల నుండి 30,000 రూ, తీసుకుంటున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. ఎప్లైన్ పిటిషన్ చెల్లించిన నాటి నుండి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పలుమార్లు సర్వేర్లు కలిసి డబ్బులు ముడితేనే సర్వే చేయడానికి వస్తున్నాడు. తక్కువ డబ్బులు ఇస్తే సంబంధిత రిపోర్టు ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నాడు కాలయాపన చేస్తున్నాడు. ఇటీవల మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఆవుల మహేష్, చిట్యాల గ్రామంలోని సర్వే నెంబర్లు 321,326,328, ఎప్లైన్ దరఖాస్తు రెండుసార్లు చేశాడు. ఇతను డబ్బులు ఇవ్వకపోవడంతో సర్వే చేయకుండా కాలయాపన చేస్తున్నాడు. ఆవుల మహేష్, విసుకు చెంది డబ్బులు ఇవ్వడానికి సర్వేర్ను కలిశాడు అందుగ్గాను మండల సర్వే ఉపేందర్, ఎకరానికి 3 వేలు ఇస్తేనే సర్వే చేస్తానని ముందుగా కొంత డబ్బు అడ్వాన్స్ తీసుకున్నాడు తరువాత వచ్చి సర్వే చేశారు. ఆ సర్వే రిపోర్ట్ ఇవ్వమని అడగగా మిగతా డబ్బులు చెల్లిస్తేనే రిపోర్ట్ ఇస్తానని సర్వే ఉపేందర్ అన్నాడు, ఇలాంటి అవినీతి సర్వేర్ పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మండల రైతులు కోరుతున్నారు. విస్కు చెందిన రైతు మహేష్ శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ వినోద్ కుమార్ ను, కలిసి మండల సర్వేలు ఉపేందర్ పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.



# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా..?

**స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి**

**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 18:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిపోయిందని బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, నర్సింగ్ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు పై చదువులు, ఉద్యోగాలు, పోటీ పరీక్షల కోసం అవసరమైన టీసీలు, మెమోలు, ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్లినప్పుడు, ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అందకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల నుంచే ఫీజులు చెల్లించాలని కోరుతున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైఫల్యానికి విద్యార్థులను బలిచేయడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో విద్యాసంస్థలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయని, అధ్యాపకులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి నెలకొనడంతో పాటు కొన్ని కళాశాలలు మూతపడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో విద్యార్థులకు పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించిన మాధవరెడ్డి, విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి, ప్రతి విద్యార్థికి ఎలాంటి ఆటంకం లేకుండా టీసీలు, మెమోలు, ఒరిజినల్ సర్టిఫికెట్లు అందేలా ప్రభుత్వం అత్యవసర చర్యలు



చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.లేకపోతే విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని ఢిల్లీ మాధవరెడ్డి హెచ్చరించారు.

## రైల్వే జేఏసీ మహా పాదయాత్రను విజయవంతం చేయండి

**- తేజో మయి మాల కుల సంఘం**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరగబోయే మహా పాదయాత్రలో రైల్వే కార్మికుల పిల్లలు మరియు రైల్వే ఎంప్లాయిస్ కూడా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని తేజో మయి మాల కులసంఘం నాయకులు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మరియాల కృష్ణ మాట్లాడుతూ...కాజీపేట నివాసులు,అయోధ్య పురం గ్రామస్తులు,కడిపికొండ గ్రామస్తులు,మడికొండ గ్రామస్తులకు,చుట్టు ప్రక్కల గ్రామస్తులకు ఉమ్మడి వరంగల్ జిల్లా వారికి కాజీపేట లోని అయోధ్య పురం ఆర్ఎంయు కోచ్ ఫ్యాక్టరీలో భూనిర్వాయితులకు,స్థానికులకు ఉద్యోగాలు కాజీపేట ను డివిజన్ గా చేయాలని అంశంపై నేడు ఉదయం 9 గంటలకు మడికొండ అంబేద్కర్ స్టాచ్ నుండి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు మహా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుంది.కావున పార్టీలకతీతంగా,కులాలకతీతంగా,మతలకు అతీతంగా,యవనస్తులు,పెద్దలు యువతి యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రైల్వే జాక్ కన్వీనర్ దేవులపల్లి రాఘవేంద్ర,చైర్మన్ కొండ్ర నర్సింగ రావు,ఎం.రాజయ్య సంఘం కోశాధికారి పప్పుల గోవర్ధన్,కాందారి రాజమౌళి,కొత్త రవి,బత్తుల సమ్మయ్య,బరబరీ ఉప్పల్ రావు,నీరటి సాయిరాజ్,బరాబరి శ్రీకాంత్,బండారి రాజేందర్,పోతరాజు రాజేశ్వర్ రావు,కాలమాల మహేందర్,బండారి నర్సింగ్ రావు,ఓగ్గుల భద్రయ్య,పోతుల సాంబయ్య,పర్లపల్లి రాజేష్,అలువాల అనిల్,జనపట్ల యాదగిరి,గొర్రె ఇశ్వర్,గడెం వెంకట స్వామి,బొబ్బిలి రాజేందర్ పాల్గొన్నారు.



# కాలు తొలగించాల్సిన వృద్ధుడిని కాపాడిన అత్యాధునిక రక్తనాళాల శస్త్రచికిత్స....






తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: మధుమేహం ఉన్న వృద్ధుల్లో పాదంపై ఏర్పడే చిన్న గాయం కూడా నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది.ముఖ్యంగా కాలికి రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో తీవ్ర అడ్డంకులు ఏర్పడితే,కాలి వేళ్లు కుళ్లిపోవడం (గ్యాంగ్రీన్),కాలు తొలగించాల్సిన పరిస్థితి,కొన్నిసార్లు ప్రాణాపాయం కూడా సంభవించవచ్చునని,హనుమకొండ బాలసముద్రం లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సర్జన్ డాక్టర్ రంజిత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఇటువంటి క్రిటికల్ లింబ్ థ్రెటెనింగ్ ఇస్కీమియా వంటి ప్రమాదకర పరిస్థితుల్లో సకాలంలో రక్తప్రసరణను పునరుద్ధరించే ఆధునిక వాస్కులర్ శస్త్రచికిత్సలు అవయవాన్ని కాపాడడమే కాకుండా రోగి జీవన నాణ్యతను కూడా మెరుగుపరు స్తాయి అని తెలిపారు.అటువంటి క్లిష్టమైన కేసులో, మలక్ పేట లోని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వాస్కులర్ సర్జరీ నిపుణులు వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన 81 ఏళ్ల కుసుమ భద్రయ్య కాలును తొలగించాల్సిన పరిస్థితి నుంచి విజయవం తంగా కాపాడారు.కుడికాలి మూడో వేలు గ్యాంగ్రీన్కు గురవడంతో ఆసుపత్రికి వచ్చిన ఆయనకు నిర్వహించిన పరీక్షల్లో కాలికి రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమనిలో తీవ్ర అడ్డంకి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.వైద్య పరీక్షల్లో ఆయనకు రైట్ ఫెమొరో–పాప్లిటియల్ ఆక్లూజివ్ డిసీజ్ తో కూడిన క్రిటికల్ లింబ్ థ్రెటెనింగ్ ఇస్కీమియా ఉన్నట్లు నిర్ధారణ అయింది.ఇప్పటికే టైప్–2 మధుమేహం,రక్తపోటు కూడా ఉండటంతో కాలు పూర్తిగా తొలగించాల్సిన ప్రమాదం ఉందని గుర్తించిన వైద్య బృందం అత్యవసరంగా అవయవాన్ని కాపాడే వాస్కులర్ బైపాస్ శస్త్రచికిత్స నిర్వహించాలని నిర్ణయించింది.అత్యాధునిక వాస్కులర్ లింబ్–సాల్వేజ్ శస్త్రచికిత్స కన్సల్టెంట్ వాస్కులర్,ఎండోవాస్కులర్ సర్జన్ డా.రంజిత్ కుమార్ ఆనందసు ఆధ్వర్యంలో రోగికి రైట్ ఫెమొరో–పాప్లిటియల్ బైపాస్ శస్త్రచికిత్సతో పాటు గ్యాంగ్రీన్కు గురైన కుడి కాలి మూడో వేలిని తొలగించే శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.

మధుమేహం కారణంగా కాళ్లకు రక్త ప్రసరణ తగ్గి గ్యాంగ్రీను గురయ్యే రోగుల్లో సకాలంలో సరైన వాస్కులర్ చికిత్స అందిస్తూ పెద్ద ఎత్తున అవయవాలను కాపాడవచ్చునిఈ కేసు మరోసారి నిరూపించిందని యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మలక్ పేట్ యాజమాన్యం తెలిపింది.

అత్యధిక వ్యాస్కుర్ ఆపరేషన్ థియేటర్లు ఆధునిక ఇమేజింగ్ సదుపా యాలు అనుభవజ్ఞులైన వాస్కులర్ సర్జన్లు, కార్డియా లజిస్టులు ఎండోక్రైనాలజిస్టులు, నెఫ్రాలిల జిస్టులతో కూడిన సమన్వయ వైద్య బృందం ద్వారా తెలంగాణలో అత్యంత క్లిష్టమైన రక్తనాళాల వ్యాధులకు కూడా సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నామని ఆసుపత్రి డైరెక్టర్ గోరకంటి పవన్ యూనిట్ హెడ్ కె.శ్రీనివాస్ రెడ్డి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదిరి తెలిపారు.

# ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

**- ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ వ్యవస్థాపకులు,చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి**



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజీలో నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు,చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ రెడ్డి నూతన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో క్రమశిక్షణ,పట్టుదల,నిరంతర శ్రమతో చదివితే జీవితంలో అత్యున్నత విజయాలను సాధించగలరని తెలిపారు.సమయపాలన,విలువలతో కూడిన విద్య,ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథమే విజయానికి మూలమని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం,నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను కూడా అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించగా,కళాశాల చైర్మన్ డా.వి నరేందర్ రెడ్డి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్,అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దూపదీప నైవేద్య అర్చకుల మండల అధ్యక్షుడిగ నెక్కొండ అఖిల్ సాయిశర్మ



తొలి అక్షరం/నెక్కొండ జూలై 18: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి భీమదేవరపల్లి మండల దూపదీప నైవేద్య అర్చకుల సంఘం నూతన అధ్యక్షుడిగా నెక్కొండకు చెందిన కీర్తిశేషులు బూరుగుపల్లి శివరామ్ శాస్త్రి సిద్ధాంతి కుమారుడు బూరుగుపల్లి అఖిల్ సాయిశర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.భీమదేవరపల్లి మండల కేంద్రంలోని శ్రీ భీమేశ్వర ఆలయంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి అర్చకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు గణేష్ సిద్ధాంతి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడిగా గుడికందుల రమేషాచారి, కార్యదర్శిగా గుండ్ల శ్రీరామశర్మ, కోశాధికారిగా అనుముల ప్రవీణ్ శర్మతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.నెక్కొండకు చెందిన అఖిల్ సాయిశర్మ మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల నెక్కొండ మండలంలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, అర్చకులు, ఆధ్యాత్మిక వేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# చౌటుప్పల్‌లో కోతుల బెడదకు చెక్.. ప్రత్యేక డ్రైవ్‌తో 211 కోతులు బంధింపు

**పట్టణాన్ని కోతుల సమస్య నుంచి పూర్తిగా విముక్తం చేస్తాం మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**





తొలి అక్షరం/చౌటుప్పల్, జూలై 18: చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజులుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బెడదను నివారించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్ ఆదేశాల మేరకు మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది.పట్టణ ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చైర్‌పర్సన్ ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి నుంచి కోతులను పట్టడంలో నైపుణ్యం కలిగిన ప్రత్యేక బృందాన్ని రప్పించారు. ఈ బృందం విద్యానగర్ పరిసరాలు, హెచ్‌పీ గ్యాస్ సమీపం, కచ్చీరు ప్రాంతాల్లో ప్రత్యేక బోనులను ఏర్పాటు చేసి శనివారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో 211 కోతులను బంధించింది.పట్టుబడిన కోతులను మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు సురక్షితంగా ములుగు జిల్లా మాటు కొండూరు అటవీ ప్రాంతానికి తరలించి విడిచిపెట్టేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, "పట్టణ ప్రజల రక్షణ, సౌకర్యమే మా మొదటి ప్రాధాన్యత. కోతుల కారణంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం మా దృష్టికి రావడంతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాం. పట్టణాన్ని పూర్తిగా కోతుల బెడద నుంచి విముక్తం చేసే వరకు ఈ చర్యలు కొనసాగిస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాక చిరంజీవి, హన్ను మహమ్మద్, బద్రి గాలయ్య, చింతల ఉమామహేశ్వరి, నాయకులు చింతల సాయిలు, బత్తుల దాసు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.కోతుల బెడద నివారణకు చైర్‌పర్సన్ తీసుకున్న చొరవను పట్టణ ప్రజలు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మిగిలిన కోతులను కూడా పట్టుకుని చౌటుప్పల్ పట్టణాన్ని పూర్తిగా కోతుల సమస్య నుంచి విముక్తం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐతముత్తమ్మ మరియు వర్రే సాయిలు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రెడ్లవాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల శ్రీనివాస్.





తొలి అక్షరం/నెక్కొండ జూలై 18:వరంగల్ జిల్లా నెక్కొండ మండలశీ తోపనపల్లి గ్రామానికి చెందిన ఐతముత్తమ్మ మరియు వర్రే సాయిలు వేరువేరు సంఘటన లో అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన రెడ్లవాడ ఏ సి ఎస్ చైర్మన్ ఆవుల శ్రీనివాస్, నెక్కొండ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్, తోపనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ చాగంటి మమతతిరుమల్,వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అఖిల్, రెడ్లవాడ పి ఏ సి ఎస్ డైరెక్టర్స్ వంగాల నాగిరెడ్డి, వర్రె సూరయ్య, మరియు వార్డ్ సభ్యులు అనుముల మానస,సురేష్ తోపనపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాగంటి నారాయణ, కుల్ల వెంకన్న,ఎండి మైబు, తోకల కర్రయ్య , తదితరులు మృతురాలికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

# పేరిణి నాట్యం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక..

**సంప్రదాయ కళలను కాపాడటం అందరి బాధ్యత..**


**కాళోజీ కళాక్షేత్రాన్ని కళలకు శాశ్వత వేదికగా తీర్చిదిద్దుతున్నాం..**

**పేరిణి గురు-శిష్య పరంపర వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని**

తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో,నటరాజ కల కృష్ణ నృత్యజ్యోతి అకాడమీ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో గజ్జెల రంజిత్ కుమార్ నిర్వహించిన "పేరిణి నాట్య గురు–శిష్య పరంపర" వేడుకకు ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు.తొలుత పలువురు నృత్యకళాకారులు చేసిన కళా ప్రదర్శనలు తిలకించారు,అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేరిణి నాట్యం వంటి గొప్ప సాంప్రదాయ కళలను సంరక్షించడం చిన్న విషయం కాదన్నారు.ఎంతమంది పాల్గొన్నారన్నది కాకుండా ఈ కళా సంప్రదాయాన్ని భావితరాలకు చేరవేయాలనే తపన ఉండటం గొప్ప విషయమని కొనియాడారు.పేరిణి నాట్యం కేవలం ఒక నృత్యరూపం మాత్రమే కాదని,యుద్ధానికి వెళ్లే వీరుల్లో ధైర్యం,ఉత్సాహం నింపే అపూర్వమైన వారసత్వ కళారూపమని పేర్కొన్నారు.కాళోజీ కళాక్షేత్రం రాష్ట్రంలో కళలకు నిలయంగా మారడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం నిలిచిపోయిన కళాక్షేత్ర నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేసి,కొద్ది నెలల్లోనే అందుబాటులోకి తీసుకురావడం వల్ల నేడు ఇక్కడ వరుసగా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.ఇలాంటి వేదికల ద్వారా యువతకు మన సంస్కృతి,సంప్రదాయాలు చేరువవుతాయని అన్నారు.పేరిణి నాట్య గురు–శిష్య పరంపరను కొనసాగిస్తూ ఈ కళను సజీవంగా ఉంచుతున్న గురువులు,కళాకారులు,నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికలుగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నటరాజ కళ కృష్ణ,పద్మశ్రీ అవార్డ్ గ్రహీత ఉమా మహేశ్వరి,ధరావత్ రాజ్ కుమార్,విజయ రచన,పేరిణి నృత్య గురువులు,నాట్య కళాకారులు పాల్గొన్నారు.



# అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో మూడు రోజుల ఉచిత జనరల్ మెడిసిన్ మెగా ఆరోగ్య శిబిరం





తొలి అక్షరం/వరంగల్, జూలై 18: ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్, వరంగల్ ఆధ్వర్యంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్ డా. ఎన్. రాజి రెడ్డి వీదీదూ, ఐచీదీ గారి సేవలతో జూలై 21, 22, 23 తేదీలలో ప్రత్యేక ఉచిత జనరల్ మెడిసిన్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది.ఈ శిబిరంలో మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (బీపీ), థైరాయిడ్ వ్యాధులు, వైరల్ జ్వరాలు, సాధారణ ఆరోగ్య సమస్యలు వంటి అనారోగ్యాలపై నిపుణుల వైద్య పరీక్షలు, సలహాలు మరియు అవసరమైన చికిత్స అందించబడుతుంది.ఆరోగ్య శిబిరంలో భాగంగా సీబీపీ జదీూ, రక్తంలో చక్కెర పరీక్ష (=దీూ/ఎదీూ), సీరమ్ క్రియాటినిన్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారు. అలాగే లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ ప్రొఫైల్, హెచ్‌బీఏ1సీ (ఎపొూ1ఎ) వంటి ముఖ్యమైన రక్త పరీక్షలపై 50% ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నారు.మధుమేహం, బీపీ, థైరాయిడ్ వంటి వ్యాధులు ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోయినా, నిర్లక్ష్యం చేస్తే గుండె, మూత్రపిండాలు, కంటి చూపు వంటి కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి సమయానికి చికిత్స పొందాలని సూచించారు.ఈ శిబిరం జూలై 21, 22, 23 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్, కొత్తపేట క్రాస్ రోడ్, ఆరెపల్లి, వరంగల్ లో నిర్వహించబడుతుంది. ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.అపాయింట్‌మెంట్ & వివరాలకు: ☏ 94598 75555.

# ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్‌లో షాద్‌నగర్‌కు ప్రశంసలు..

**• ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను అభినందించిన ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియలో రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే షాద్‌నగర్ నియోజకవర్గం ముందంజలో నిలవడంతో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ) నిర్వహించిన కార్యక్రమాలు, SIR ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ పురోగతి నివేదికను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీనాక్షి నటరాజన్‌కు అందజేశారు. నియోజక వర్గంలో చేపట్టిన కార్యాచరణ, డిజిటలైజేషన్ పురోగతిపై ఆమె సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. అలాగే, షాద్‌నగర్ నియోజకవర్గ సర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా పురుషోత్తం రెడ్డి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడాన్ని ప్రశంసిస్తూ, మీనాక్షి నటరాజన్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనను ప్రత్యేకంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తల సమన్వయంతో సర్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని మీనాక్షి నటరాజన్ సూచించినట్లు వెల్లడించారు.

# వెల్లంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దావకానను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 18:** గ్రామంలో మద్యపానం నిషేధించాల సిపిఎం వెల్లంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవఖానను పూర్తి చేసి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ సర్పంచ్ కూరెళ్ళ నర్సింహా చారి డిమాండ్ చేశారు. సిపిఎం వెల్లంకి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిశీలించి, అనంతరం నూతనంగా నిర్మాణం చేసి ప్రారంబానికి నోచుకోని పల్లె దవాఖానను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ నూతన పల్లె దావఖాన పూర్తి అయినా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం లేదని అన్నారు. ఆకతాయిలు కిటికీల అద్దాలు, తలుపులు ధ్వంసం చేసి మద్యం సేవించి సీసాలు పగలగొడుతున్నారని అన్నారు. దావఖానకు దారిని తీసి, ప్రారంభించి వెంటనే ప్రజలకు అందుబాటులోకి



తీసుకురావాలని డాక్టర్ రెగ్యులర్ గా అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గ్రామంలో పూర్తి మద్యపానా నిషేధం అమలు చేయాలని గ్రామ సర్పంచ్ కు వినతివెల్లంకి గ్రామంలో మధ్యానికి బానిసలయ్యి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆరోగ్యాలు చెడిపోయి అనేక కుటుంబాలు రోడ్డున పడాల్సిన దుస్థితి ఏర్పడిందని కావున మద్యపాన నిషేధం విధిస్తూ గ్రామ పంచాయతీలో తీర్మానం చేయాలని గ్రామ సర్పంచ్ ఏడెం రాధ కు సిపిఎం పార్టీగా వినతి పత్రం



సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్,మాజీ ఎంపీటీసీ లు బర్లబాబు రావు,ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహా, వార్డు సభ్యులు కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల వినీత, ఆవనగంటి వెంకటమ్మ, నాయకులు సీనియర్ నాయకులు ఆవనగంటి స్వామి, కర్రే సంతోష్, చెన్ను స్వామి, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ ప్రసన్న మృతి చాలా బాధాకరం: దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట జులై 18:** మునుకుంట్ల గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర మెడికల్ వైద్య కాలేజీ విద్యార్థిని చుక్క లక్ష్మీ ప్రసన్న ( MBBS ) విద్యార్థి మృతి చెందడంతో వారి పార్థిహ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలోకట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ యాదవ్ బొల్లెపల్లి సర్పంచ్ వల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డియూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు ఆనంద్ విజయ్ శ్రీను నవీన్ కుమార్ గౌడ్ నాగరాజు శ్రవణ్ రాకేశ్ రెడ్డి గణేష్ జేశ్వర్ వరుణ్ నితిన్ సంపత్ వంశీ నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు

# పైళ్ల మల్లారెడ్డిసాధన దంపతుల ప్రోత్సాహమే నా విజయానికి పునాది: యాట సంధ్య

**వలిగొండ రైతుబిడ్డ నుంచి అమెరికా వేదిక వరకు తెలంగాణ గాత్రం**

**తొలి అక్షరం/వలిగొండ జులై 18:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలానికి చెందిన జానపద గాయని యాట సంధ్య ప్రస్తుతం అమెరికా వేదికలపై తెలంగాణ జానపద గీతాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. రైతు కుటుంబంలో జన్మించిన సంధ్య, చిన్ననాటి నుంచే జానపద గేయాలతో తన ప్రతిభను చాటుకుని, తెలంగాణ ఉద్యమంలో తన గాత్రంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో స్పందించిన సంధ్య, తన ఎదుగుదలలో పగిళ్ల మల్లారెడ్డిసాధన దంపతుల ప్రోత్సాహం మరువలేనిదని పేర్కొన్నారు. "ఇంటర్ నుంచి వారు స్థాపించిన ప్రభుత్వ విద్యాసంస్థలో చదివాను. నా పాటలోని ప్రతిభను గుర్తించి నన్ను ప్రోత్సహించారు. నేడు నా గాత్రం ప్రపంచ వేదికలకు చేరడానికి వారు చూపిన నమ్మకం, అందించిన ప్రోత్సాహమే కారణం.



వారి రుణం జీవితాంతం మరువలేను" అని



తెలిపారు. ప్రస్తుతం అమెరికాలో తెలంగాణ సంస్కృతి, భాష, జానపద కళలను ప్రపంచానికి పరిచయం చేస్తూ యాట సంధ్య తెలంగాణకు సాంస్కృతిక రాయబారిగా గుర్తింపు పొందుతున్నారు. గ్రామీణ ప్రతిభకు సరైన ప్రోత్సాహం లభిస్తే ప్రపంచ స్థాయికి ఎదగవచ్చని ఆమె విజయగాథ మరోసారి నిరూపిస్తోంది..

# నందిగామ పోలీస్ స్టేషన్ నుండి కార్తీక్ రెడ్డిని, రైతులను బేషరతుగా విడుదలకు డిమాండ్

- **నిరసనలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి**
- **భారీ సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు**
- **నిరసనతో బేషరతుగా కార్తీక్ రెడ్డిని,రైతులను విడుదల చేసిన పోలీస్ యంత్రాంగం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని బహుదూర్‌గూడ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల నిరసనకు మద్దతుగా వెళ్లిన రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని మరియు రైతులను పోలీసులు అరెస్ట్ చేసి నందిగామ పోలీస్ స్టేషన్ తరలించడంతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరియు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నందిగామ మండల పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని కార్తీక్ రెడ్డికి గారికి మరియు రైతులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వ భూసేకరణకు మరియు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ,పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గారిని,రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసు అధికారులతో మాట్లాడి వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయకుండా,బేషరతుగా విడుదల చేయాలని కోరగా పోలీసులు ఆయనను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్..

**ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ సర్కార్**

**యువత చేతుల్లోని రాష్ట్ర భవిష్యత్..**

**యువతకు అండగా**

**బిఆర్ఎస్ ..: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**భారీ సంఖ్యలో సరూర్ నగర్ లోని సంగ్రామా సదస్ కు తరలిన గులాబీ శ్రేణులు..**

**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు యువత సిద్ధం కావాలని, యువత చేతిలోనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, యువతను విస్మరిస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు శనివారం హైదరాబాద్ సరూర్ నగర్లో కేటీఆర్ ఆధ్వర్యంలో తలపెట్టిన యువ సంగ్రమ సదస్సుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో



తరలి వెళ్లారు.. ఇందులో బాగానే ముందుగా షాద్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఆయన గులాబీ శ్రేణులతో కలిసి సదస్సు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులను, యువతను విస్మరిస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలి అన్నారు.. యువత భవిష్యత్ కేసిఆర్, కేటీఆర్ చేతుల్లోనే కలదని, మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి చేసే వరకు యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు చేతకాని ప్రభుత్వంనకు ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు



సర్వదా సిద్ధమయ్యారన్నారు.. యువ సంగ్రామ సదస్సుకు తరలి వెళ్లేందుకు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, బుచ్చిగూడ వెంకట్ రెడ్డి భారీగా విచ్చేసిన పట్టణ కౌన్సిలర్లకు,సర్పంచులు,మాజీ ప్రజాపతినిధులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం.. సంగ్రామ సదస్సుకు మోత్కూలగూడ నుంచి భారీగా తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

**తొలి అక్షరం/నందిగామ, జులై 18:** నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ నిర్వహిస్తున్న సంగ్రామ సదస్సులో పాల్గొనేందుకు శనివారం భారీగా బయలుదేరారు. గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఒకేచోట సమావేశమై ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నాయకత్వంలో సదస్సు వేదికకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సంగ్రామ సదస్సు పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు దోహదపడుతుందని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడంతో పాటు భవిష్యత్ కార్యాచరణపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గం నలుమూలల



నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు సదస్సుకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. మోత్కూలగూడ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు అండగా ఎల్లప్పుడూ ఉంటా..

**పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండండి**

**అమరవీరుల స్థూపం ఆవిష్కరణను విజయవంతం చేయండి:**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తెలంగాణ తల్లి, షోయబుల్లా ఖాన్ విగ్రహాలను సొంత నిధులతో ఏర్పాటు చేస్తా..**

**షాద్ నగర్ టీయూజేఏసీ నేతలు టీజీ శ్రీనివాస్, పినపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలుసుకున్న ఉద్యమ కారులు**

**ఉద్యమ నేతలతో ఎమ్మెల్యే శంకర్ కీలక చర్చలు**







**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 18:** తెలంగాణ ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని, ఉద్యమకారుల కోసం ఎలాంటి సహాయానికైనా తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తన సొంత నిధులతో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణను తెలంగాణ ఉద్యమకారులందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక (టీయూజేఏసీ) నాయకులుగౌరవ అధ్యక్షుడు పినపాక ప్రభాకర్, అధ్యక్షుడు టిజి శ్రీనివాస్ నేతృత్వంలో ఆయా పార్టీలకు, సంఘాలకు, మీడియాకు చెందిన ఉద్యమకారులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అమరవీరుల స్థూపం నిర్మాణానికి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమకారుల త్యాగాలను గౌరవిస్తూ తన సొంత నిధులతో అమరవీరుల స్థూపాన్ని నిర్మించడం ద్వారా ఉద్యమంపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా టీయూజేఏసీ నాయకులు మాట్లాడుతూ, ధ్వంసమైన తెలుగుతల్లి విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, తెలంగాణ రైతాంగ పోరాటంలో కలాన్ని గన్నుగా మార్చి పోరాడిన మహనీయుడు షోయబుల్లా ఖాన్ విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించేలా కృషి చేస్తానన్నారు. ఉద్యమకారులు ఏ సమస్యతో వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమం పూర్తయిన వెంటనే టీయూజేఏసీ నాయకులు కోరిన మేరకు తెలంగాణ తల్లి మరియు షోయబుల్లా ఖాన్ విగ్రహాలను కూడా తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. రేపు జరిగే అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూజేఏసీ సలహాదారులు వంగూరి గంగిరెడ్డి, ఎండి ఖాజా ఫాషా (కేపీ), పంది వెంకట్రాంరెడ్డి, లట్టుపల్లి మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పినపాక ప్రభాకర్, అధ్యక్షుడు టీజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనుముల శ్రీధర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు జాంగారి రవి, బుద్దల జంగయ్య, అదెట్ల రాజు, కోశాధికారి కొండోజు వంశీకృష్ణ, నాయకులు బిశ్వా కృష్ణయ్య, ఎన్. రతన్ నాయక్, మూల జనార్దన్, కరుణాకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

---

## కరీంనగర్ కార్పొరేషన్‌కు 66 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

**● నలుగురు మహిళలకు అవకాశం.. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత**

**తొలి అక్షరం/కరీంనగర్ 18:** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ డివిజన్ అధ్యక్షుల నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ నలుగురు మహిళలకు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా అవకాశం కల్పించడం విశేషమన్నారు. కొత్తగా నియమితులైన డివిజన్ అధ్యక్షులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన సూచించారు.

## కరీంనగర్‌లో సిటీ బస్సుల ఏర్పాటు కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నేతల వినతి:

**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 18 :** కరీంనగర్ నగరంలో ప్రజా రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు సిటీ బస్సు సర్వీసులను ప్రారంభించాలని కోరుతూ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్ సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో కరీంనగర్ నగరం వేగంగా విస్తరిస్తోందని, ప్రస్తుతం సుమారు ఆరు లక్షల జనాభాతో పాటు మూడు వైద్య కళాశాలలు, శాతవాహన విశ్వవిద్యాలయం ఉండగా, ఇటీవల14 గ్రామాలు కార్పొరేషన్‌లో విలీనమయ్యాయని పేర్కొన్నారు. అయినప్పటికీ నగరంలో ప్రభుత్వ సిటీ బస్సు సర్వీసులు లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు, మహిళలు, వృద్ధులు మరియు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి రావడం వల్ల ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని, నగరంలోని ప్రధాన ప్రాంతాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులను అనుసంధానించేలా వెంటనే సిటీ బస్సు సర్వీసులను ప్రారంభించాలని కోరారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

**● తొర్రూర్ మెడికేర్ హాస్పిటల్ సహకారంతో ...**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జులై 18:** తొర్రూరు మండలంలోని కంటయపాలెం గ్రామంలో శనివారం తొర్రూరు మెడికేర్ హాస్పిటల్ సహకారంతో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాగి సంగీత జగదీష్ చారి మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో 140 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ కోట నరేష్, డాక్టర్ కిరణ్ లు మాట్లాడుతూ మహిళలు గర్భకోశ సమస్యలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బీపీ షుగర్ పరీక్షలు చేయించుకొని అప్రమత్తంగా ఉండాలని కోరారు. సెంటర్ మేనేజర్ వై రమ మాట్లాడుతూ సీజన్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసర పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రవితేజ, బాలవికాస కోఆర్డినేటర్ జె.శైలజ, మెడికేర్ హాస్పిటల్ సిబ్బంది రాధాకృష్ణ, కీర్తి, శిరీష, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం.. ఒకే ఎన్నిక

**● ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం.. వన్ నేషన్ ● ఎన్నికల మోడ్‌కు బ్రేక్ పడాలి..పాలనకు సమయం దొరకాలి**

**● తొలి అక్షరం ప్రత్యేక ఇంటర్వ్యూలో రాజకీయ విశ్లేషకులు పింగళి వెంకటేశ్వర రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు)జూలై18:** దేశంలో ఒక దేశం, ఒక ఎన్నిక (వన్ నేషన్, వన్ ఎలక్షన్) అంశంపై చర్చ జోరందుకున్న వేళ, ప్రముఖ రాజకీయ,సామాజిక విశ్లేషకులు పి.వి.రావు తొలి అక్షరం పత్రికతో ప్రత్యేకంగా మాట్లాడారు. నిరంతర ఎన్నికల చక్రం వల్ల దేశ ప్రగతి ఎలా కుంటుపడుతోంది, ఈ సంస్కరణ వల్ల వచ్చే మార్పులు ఏంటి అనే అంశాలపై ఆయన పంచుకున్న ఆసక్తికర విశేషాలు ఆయన మాటల్లోనే...

**ప్రశ్న: అసలు ఈ సంస్కరణ దేశానికి ఎందుకు అంత అవసరం అంటారు?**

**పి.వి.రావు:**
చూడండి, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ఎన్నికలు మన వ్యవస్థకు పునాది అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, ప్రస్తుతం మన దేశంలో పరిస్థితి ఎలా ఉందంటే.. ఏడాది పొడుగునా ఎక్కడో ఒకచోట, ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. దీనివల్ల ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికల మోడ్ లోనే ఉండిపోతున్నాయి. రాజకీయ పార్టీలకు ఎప్పుడూ ఎన్నికలు, ప్రచారాలు, ఓట్ల లెక్కలే సరిపోతున్నాయి. ఈ నిరంతర వలయం (ఎన్నిక ₙ ప్రచారం ₙ మళ్లీ ఎన్నిక) వల్ల అసలైన పరిపాలన పక్కకు పోతోంది. అందుకే ఈ చక్రాన్ని బద్దలు కొట్టడానికి ఒక దేశం, ఒక ఎన్నిక ఒక న్యాయసమ్మతమైన, అవసరమైన సంస్కరణ.

**ప్రశ్న: దీనివల్ల దేశానికి జరిగే ప్రధాన ప్రయోజనాలు ఏంటి? పి.వి.రావు:**
దీనివల్ల ప్రధానంగా 6 ప్రయోజనాలు ఉన్నాయి. నేను వాటిని స్పష్టంగా వివరిస్తాను.

**వేల కోట్ల ప్రజాధనం ఆదా:**

ప్రతి ఎన్నికకూ భద్రత, సిబ్బంది, రవాణా, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోంది. పార్టీలు కూడా విపరీతంగా ఖర్చు పెడుతున్నాయి. ఎన్నికలన్నీ కలిపి నిర్వహిస్తే ఈ వృథా ఖర్చు తగ్గి, ఆ వేల కోట్ల నిధులను విద్య, ఆరోగ్యం, సంక్షేమ పథకాలకు వాడుకోవచ్చు.

**అంతరాయం లేని అభివృద్ధి:**

తరచూ ఎన్నికలు రావడం వల్ల ఆదర్శ ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్) అమల్లోకి వస్తుంది. అప్పుడు కొత్త ప్రాజెక్టులు, కీలక పాలనా నిర్ణయాలు నిలిచిపోతాయి. ఏకకాల ఎన్నికల వల్ల ప్రభుత్వాలకు నిరంతరాయంగా పనిచేసే సమయం దొరుకుతుంది.

**పరిపాలన, భద్రతా దళాల సద్వినియోగం:**

ఎన్నికల విధులకు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులను వాడటం వల్ల సాధారణ ప్రభుత్వ సేవలు దెబ్బతింటున్నాయి. అలాగే దేశవ్యాప్తంగా పదేపదే భద్రతా దళాలను తిప్పడం వల్ల వారిపై ఒత్తిడి పెరుగుతోంది. ఒకేసారి ఎన్నికలు పెడితే ఈ సమస్యలన్నీ తీరుతాయి.

**దీర్ఘకాలిక వ్యూహాలపై దృష్టి:**

నిరంతర ఎన్నికల వల్ల పార్టీలు కేవలం తక్షణ రాజకీయ లాభాలు, స్వల్పకాలిక ఉచిత హామీలకే పరిమితం అవుతున్నాయి. స్థిరమైన ఐదేళ్ల కాలం ఉంటే.. దీర్ఘకాలిక ఆర్థిక విధానాలు, ఆర్థిక వృద్ధి, దేశ పురోగతిపై దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది.

**ప్రశ్న: ఈ సంస్కరణతో ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింటుంది,ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందనే వాదనలు ఉన్నాయి కదా?**

**పి.వి.రావు:**
అది పూర్తిగా అపోహ మాత్రమే. ఒక దేశం, ఒక ఎన్నిక అంటే ఒక పార్టీ, ఒక ప్రభుత్వం అని కాదు. లేదా రాజకీయ పోటీని ముగించడం అంతకంటే కాదు.
ప్రజలకు తమ ఓటు హక్కు, నచ్చిన ప్రతినిధిని ఎన్నుకునే స్వేచ్ఛ పూర్తిగా ఉంటుంది.
ప్రభుత్వాలను మార్చే, నాయకులను ప్రశ్నించే హక్కు యథాతథంగా కొనసాగుతుంది. మార్పల్లా ఒక్కటే ఎన్నికలు మరింత వ్యవస్థీకృతమైన, క్రమశిక్షణతో కూడిన ఒకే క్యాలెండర్ ప్రకారం జరుగుతాయి.

**ప్రశ్న: మరి ఈ విధానాన్ని అమలు చేయడంలో ఉన్న సవాళ్లను ఎలా అధిగమించాలి?**

**పి.వి.రావు:**
ఖచ్చితంగా.. దీని అమలు చాలా జాగ్రత్తగా, రాజ్యాంగబద్ధంగా జరగాలి. భారతదేశ బలం దాని వైవిధ్యంలో ఉంది. కాబట్టి మన సమాఖ్య నిర్మాణం, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి దెబ్బతినకుండా చూడటమే అత్యంత ముఖ్యం. దీనికోసం అన్ని రాజకీయ పార్టీలతో విస్తృతమైన ఏకాభిప్రాయాన్ని సాధించాలి. ముఖ్యంగా ఏదైనా ప్రభుత్వం తన పూర్తి పదవీకాలం ముగించకముందే మెజారిటీ కోల్పోతే (అవిశ్వాస తీర్మానం వస్తే) ఎలాంటి ప్రత్యామ్నాయ వ్యవస్థ ఉండాలనే దానిపై స్పష్టమైన రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రాల స్వరాలను బలహీనపరచడం ఈ సంస్కరణ లక్ష్యం కాకూడదు.

**ప్రశ్న: చివరగా దేశ ప్రజలకు మీరిచ్చే సందేశం?**

**పి.వి.రావు:**
భారతదేశానికి ఎన్నికలు ఎంత అవసరమో.. స్థిరమైన పాలన, అభివృద్ధి కూడా అంతే అవసరం. ఈ సంస్కరణ ప్రజాస్వామ్యాన్ని తగ్గించేది కాదు, మరింత బలోపేతం చేసేది.
రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో, సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ దీనిని అమలు చేస్తే.. నవభారత నిర్మాణానికి ఇదొక ప్రగతిశీల అడుగు అవుతుంది.

# భారత తుది జట్టులో మార్పులు

● తుది జట్టులోకి కేఎల్ రాహుల్



మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య ఆదివారం మూడో వన్డే జరగనుంది. తొలి వన్డేలో భారత్ గెలిస్తే.. రెండో వన్డేలో ఇంగ్లండ్ నెగ్గింది. దాంతో సిరీస్ విజేత మూడో వన్డేలో తేలనుంది. క్రికెట్ మక్కాగా పిలిచే లార్డ్స్‌లో ఈ పోరు జరగనుంది. , ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు భారత తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. రెండో వన్డేకు దూరమైన కేఎల్ రాహుల్ మూడో వన్డే కోసం తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అనారోగ్యం కారణంగా అతడు రెండో వన్డేకు దూరమయ్యాడు. అతడు ఫిట్‌గా ఉంటే మాత్రం మూడో వన్డే ఆడటం పక్కా. అదే జరిగితే ఇషాన్ కిషన్ పక్కకు తప్పుకోవాల్సిందే. ఇక మరో మార్పు కూడా జరగనుంది. రెండో వన్డే మ్యాచ్ ఆడుతున్న సమయంలో వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయానికి గురయ్యాడు. గాయం తీవ్రత దృష్ట్యా అతను మూడో వన్డేలో ఆడే అవకాశాలు లేవు. అతడి స్థానంలో హర్ష్ దూబే తుది జట్టులో ఆడతాడని బీసీసీఐ అధికారికంగా తెలిపింది. రెండో వన్డేలో వాషింగ్టన్ సుందర్ కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ విషయాన్ని గిల్ పరోక్షంగా ప్రస్తావించాడు. ఇక ప్రిన్స్ యాదవ్‌ను ఆడించాలనుకుంటే మాత్రం ప్రసిధ్ కృష్ణ తప్పుకోవాల్సి ఉంటుంది. అయితే అది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. ఇక మరోవైపు రోహిత్ శర్మపై కూడా చాలా వార్తలే నడుస్తున్నాయి. చివరి వన్డే అంటూ కొందరు.. అబ్బే అదేం లేదంటూ బీసీసీఐ ఖండించడం చకచకా జరిగిపోయాయి. ఇప్పటికే రోహిత్ శర్మ పేరెంట్స్ లండన్ చేరుకున్నారని సమాచారం. ఏదో జరుగుతుందని లేకపోతే పేరెంట్స్ ఎందుకు వెళ్తారంటూ సరికొత్త ప్రచారం మొదలైంది. టీమిండియా తుది జట్టు (అంచనా): శుబ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, శివమ్ దూబే, హర్ష్ దూబే, అక్షర్ పటేల్, బుమ్రా, గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణ/ప్రిన్స్ యాదవ్

# రోహిత్ రిటైర్ ప్రచారంలో నిజం లేదు

● బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా



తొలి రెండు వన్డేల్లో రోహిత్ శర్మ విఫలం అయ్యాడు. దాంతో అతడి రిటైర్మెంట్‌పై వార్తలు జోరుగా వచ్చాయి. మూడో వన్డే చివరిదంటూ కూడా వార్తలు వచ్చాయి. ఇప్పటికే బీసీసీఐ పెద్దలతో రోహిత్ శర్మ సమావేశం అయినట్లు.. వన్డే ప్రపంచకప్ 2027 ప్రణాళికల్లో రోహిత్ శర్మ లేనట్లుగా వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని రోహిత్ శర్మకు బీసీసీఐ తెలిపినట్లు.. మూడో వన్డే అనంతరం రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వీటిపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది.భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 'హిట్‌మ్యాన్' రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలకబోతున్నాడంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత క్రికెట్ నియంత్రణ మండలి స్పష్టత ఇచ్చింది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరగనున్న మూడో వన్డే మ్యాచ్ తర్వాత రోహిత్ రిటైర్ అవుతాడంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని బీసీసీఐ ప్రధాన కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు. మీడియాలో వస్తున్నవన్నీ కేవలం అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు. రోహిత్ శర్మ భవిష్యత్తు గురించి జరుగుతున్న చర్చలపై దేవజిత్ సైకియా పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఆదివారం లార్డ్స్‌లో జరిగే మ్యాచ్ రోహిత్ కెరీర్‌లో చివరి మ్యాచ్ కాదు. జట్టు మేనేజ్‌మెంట్ కూడా ఆ దిశగా ఎలాంటి చర్చలు జరపలేదు. రోహిత్ భారత్ తరపున వన్డేల్లో కొనసాగుతాడు. రాబోయే సిరీస్‌లకు కూడా అతడు అందుబాటులో ఉంటాడు" అని తెలిపారు. వన్డే జట్టులో రోహిత్ రెగ్యులర్ సభ్యుడని, సోషల్ మీడియాలో వచ్చే ఊహాగానాలను అభిమానులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. జట్టు ప్రణాళికల్లో ఉన్నంత కాలం రోహిత్ సేవలు టీమిండియాకు అందుతాయని స్పష్టం చేశారు.మరోవైపు, రోహిత్ శర్మ భవిష్యత్తుకు సంబంధించిన అంతర్గత సమాచారం మీడియాకు లీక్ కావడంపై బీసీసీఐ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ జట్టుకు సంబంధించిన విషయాలపై మీడియాతో సంభాషించవద్దని బోర్డు సెలక్టర్లకు గట్టిగా సూచించింది. ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ గెలవడమే తన తదుపరి లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇప్పటికే కెప్టెన్‌గా టీ20 వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలను అందించిన రోహిత్, ఆటగాడిగా వన్డే ప్రపంచ కప్‌ను కూడా ముద్దాడాలని చూస్తున్నాడు. అయితే, 40 ఏళ్లకు చేరువవుతున్న రోహిత్ శర్మ స్థానంలో, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను వన్డే జట్టులో సిద్ధం చేయాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ భావిస్తున్నట్లు ప్రచారం సాగింది. దీనికి తోడు గత రెండు వన్డే మ్యాచ్‌ల్లో రోహిత్ పెద్దగా రాణించకపోవడంతో, గంభీర్-రోహిత్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయని, అందుకే లార్డ్స్ వన్డే తర్వాత రోహిత్ వీడ్కోలు పలుకుతాడని ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రస్తుతానికి బీసీసీఐ ఇచ్చిన వివరణతో రోహిత్ భవిష్యత్తుపై అభిమానుల్లో ఉన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి.

# జపాన్ ఓపెన్‌లో చరిత్ర సృష్టించిన పీవీ సింధు



భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో చరిత్ర సృష్టించింది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు అరుదైన ఘనత సాధించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చైనాకు చెందిన మాజీ ఒలింపిక్ ఛాంపియన్ చెన్ యుఫీయ్‌ను ఓడించి సింధు ఫైనల్‌లో అడుగుపెట్టింది. రెండేళ్ల తర్వాత బీడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్‌కు చేరడం కూడా సింధుకు ఇదే తొలిసారి కావడం విశేషం. సెమీఫైనల్లో సింధు ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. తొలి గేమ్‌లో చెన్ యుఫీయ్ నుంచి గట్టి పోటీ ఎదురైనా కీలక సమయంలో అద్భుత ఆటతో 21-19 తేడాతో గేమ్‌ను కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లో కూడా ఆధిపత్యం కొనసాగించిన సింధు 15-10 ఆధిక్యంలో ఉండగా యుఫీయ్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో ఇబ్బంది పడింది. చివరకు ఆమె రిటైర్డ్ హర్ట్‌గా మ్యాచ్ నుంచి తప్పుకోవడంతో సింధు విజేతగా నిలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఈ విజయంతో సింధు మరో ముఖ్యమైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. చెన్ యుఫీయ్‌పై ఆమె చివరిసారి 2019లో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు జపాన్ ఓపెన్ సెమీస్‌లో గెలిచి ఆ పరాజయాల పరంపరకు తెరదించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత యుఫీయ్‌పై మరోసారి విజయం నమోదు చేయడం సింధుకు ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. మ్యాచ్ ప్రారంభంలో యుఫీయ్ కొంత ఆధిక్యం సాధించినా సింధు వెంటనే పుంజుకుంది. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 10-5తో ముందంజ వేసింది. అయితే చైనా స్టార్ కూడా పోరాటాన్ని కొనసాగిస్తూ స్కోరును సమం చేసే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య 51 షాట్లతో సాగిన సుదీర్ఘ ర్యాలీ ప్రేక్షకులను అలరించింది. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో స్కోరు 19-19 వద్ద సమమైంది. అలాంటి ఒత్తిడి పరిస్థితుల్లో సింధు తన అనుభవాన్ని ప్రదర్శించి వరుస రెండు పాయింట్లు సాధించి తొలి గేమ్‌ను గెలుచుకుంది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా కనిపించింది. నెట్ దగ్గర చురుకైన ఆటతో పాటు క్రాస్ డ్రాప్ షాట్లతో యుఫీయ్‌ను ఇబ్బంది పెట్టింది. విరామ సమయానికి 11-7తో ఆధిక్యంలో నిలిచిన సింధు, ఆ తర్వాత కూడా అదే జోరు కొనసాగించింది. స్కోరు 15-10 వద్ద ఉండగా యుఫీయ్ గాయం తీవ్రత పెరగడంతో మ్యాచ్‌ను కొనసాగించలేక వెనుదిరిగింది. ఈ విజయంతో పీవీ సింధు రెండేళ్ల నిరీక్షణకు ముగింపు పలికింది. ఆమె చివరిసారి 2024లో సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ టోర్నీలో ఫైనల్ ఆడి టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత పలు టోర్నీల్లో మంచి ప్రదర్శనలు చేసినప్పటికీ ఫైనల్‌కు చేరలేకపోయింది. ప్రస్తుతం జపాన్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరడం ద్వారా మళ్లీ తన పాత ఫామ్‌ను అందుకుంటున్న సంకేతాలు ఇచ్చింది.

# ఫుట్‌బాల్ చరిత్రలో కొత్త అధ్యాయం



ఫిఫా అధికారిక ప్రకటన ప్రకారం, జులై 19న న్యూయార్క్-న్యూజెర్సీ స్టేడియంలో జరిగే స్పెయిన్ జం అర్జెంటీనా ఫైనల్ విజేత జట్టు సభ్యులు బెస్పోక్ (కస్టమ్) చాంపియన్‌షిప్ రింగ్స్‌ను అందుకోనున్నారు. ఇవి ఫిఫా పోటీల్లో ఇప్పటివరకూ ఎప్పుడూ ఇవ్వని మొదటి రింగ్స్. రింగ్ ఒక వైపు ఫిఫా వరల్డ్ కప్ ట్రోఫీనీ, మరో వైపు విజేత జట్టు గుర్తింపును ప్రతిబింబించేలా డిజైన్ చేశారు. బంగారు రంగులో, నీలి సఫైర్స్, డైమండ్స్‌తో అలంకరించిన ఈ రింగ్స్ అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. మొత్తం 2,026 లిమిటెడ్ ఎడిషన్ రింగ్స్ తయారుచేశారు. వీటిలో 30 రింగ్స్.. విజేత జట్టు సభ్యుల (ప్లేయర్స్, స్టాఫ్) కోసం రిజర్వ్ చేశారు. మిగిలిన సుమారు 1,996 రింగ్స్ ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ కోసం అమ్మబోతున్నారు. ఇప్పటి వరకు అధికారిక ధర ప్రకటించలేదు. ఒక్కో రింగ్ సుమారు ఎ25,000 (సుమారు ?21 లక్షలు) ఉండవచ్చని అంచనా ఉంది. బంగారు, డైమండ్స్, సఫైర్స్‌తో తయారైన లగ్జరీ రింగ్ కాబట్టి ధర ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ప్రతి రింగ్ ఇండివిడ్యువల్‌గా నంబర్ చేసినది. ఇది టోర్నమెంట్‌ను స్మరించుకోవడానికి ఒక ప్రత్యేక సంకేతం. ఫిఫా ఈ చర్యను అమెరికన్ స్పోర్ట్స్‌లోని చాంపియన్‌షిప్ రింగ్స్ సంప్రదాయం నుంచి ప్రేరణ పొంది ప్రవేశపెట్టింది. ఈ అప్‌డేట్ ఫుట్‌బాల్ ప్రపంచాన్ని కదిలించింది. కొందరు ఫ్యాన్స్ దీనిని స్వాగతించగా, మరికొందరు ఫుట్‌బాల్‌కు అమెరికన్ ఇన్‌ఫ్లుయెన్స్ అని విమర్శించారు. అయినప్పటికీ, విజేతలు.. ట్రోఫీ, గోల్డ్ మెడల్స్‌తో పాటు ఈ రింగ్స్‌ను కూడా అందుకోవడం చరిత్రాత్మకం అవుతుంది. రింగ్ డిజైన్‌లో ఫిఫా వరల్డ్ కప్ లోగో, తద్వారా ఈ రింగ్ ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందుతుంది. ఈ ప్రకటన ఫిఫా ఆర్గనైజేషన్ ద్వారా జూలై 16-17న వెలువడింది. ఈ టోర్నమెంట్.. హోస్ట్ దేశాలైన కెనడా, మెక్సికో, ఖూూలో జరుగుతోంది. ఫైనల్‌లో స్పెయిన్ (యూరో చాంపియన్స్), అర్జెంటీనా (డిఫెండింగ్ చాంపియన్స్) మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ రింగ్స్ విజేతల గౌరవాన్ని మరింత పెంచుతాయని ఫిఫా తెలిపింది. ఫ్యాన్స్ ఈ రింగ్స్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇవి కలెక్టర్స్ ఐటెమ్‌గా మారవచ్చు. ఫిఫా ఈ కొత్త ట్రెండ్‌తో వరల్డ్ కప్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాలని భావిస్తోంది. మొత్తంగా, ఇది ఫుట్‌బాల్‌లో ఆధునికీకరణకు ఉదాహరణ.

# రామ్‌చరణ్-సుకుమార్ కాంబో

## ఆర్‌సీ 17 పట్టాలకెక్కనుందని ప్రచారం



ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న రాంచరణ్ మరోమారు సుకుమార్‌తో సినిమాకు సిద్ధం అవుతున్నారు. వీరి కాంబో రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్–రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు.

# ప్రియాంక చోప్రా బర్త్‌డే

## విషెస్ చెబుతూ వారణాసి లుక్ విడుదల



మహేశ్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న చిత్రం 'వారణాసి'లో మహేశ్‌కు జోడీగా బాలీవుడ్ నటి ప్రియాంక కనిపించనున్న విషయం తెలిసిందే. మందాకిని పాత్రలో ఆమె సందడి చేయనున్నారు. శనివారం ఆమె పుట్టినరోజు సందర్భంగా సినిమా సెట్‌లోని ఫొటోలను విడుదల చేస్తూ రాజమౌళి పోస్ట్ పెట్టారు. 'ఆమె నవ్వితే అందం.. నవ్వకపోతే నిప్పు కణిక' అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్ కూడా ప్రియాంకకు విషెస్ చెప్పారు. 'మా ఒకే ఒక్క మందాకినికి హ్యాపీ బర్త్‌డే..' అని పోస్ట్ పెట్టారు. ప్రియాంక 'వారణాసి' కోసం 14 నెలల నుంచి షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఇందులో అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చేసినట్లు ఆమె చెప్పారు. ఇక ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ఇది ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న విడుదల కానుంది. ఈ ఏడాది అక్టోబర్ నాటికి చిత్రీకరణ పూర్తి చేసి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రియాంక చోప్రా ఫొటోస్ రిలీజ్ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరోసారి ఆసక్తికర ప్రచారం మొదలైంది. మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 9న వారణాసి తొలి గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు అభిమానులు, ఫ్యాన్ పేజీలు పెద్ద ఎత్తున పోస్టులు చేస్తూ హల్‌చల్ చేస్తున్నాయి. 'బాబు బర్త్‌డేకు భారీ సర్‌ప్రైజ్', 'బాబు బర్త్‌డేకు గ్లింప్స్ లోడింగ్'. 'ఆగస్టు 9న ఇంతకుముందెన్నడూ చూడని హైప్ చూడబోతున్నారు' అంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు షేర్ చేస్తున్నారు. దీంతో హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో ఉన్నాయి.

# ఇన్‌స్టాలో దుమ్మురేపిన ఫౌజీ

## ఫస్ట్‌లుక్ విడుదల కాగానే 5.33 లక్షల లైక్స్



రెబల్ స్టార్ ప్రభాస్ సినిమా అంటే థియేటర్లలో మాత్రమే కాదు, సోషల్ మీడియాలోనూ అభిమానుల సందడి ఏ స్థాయిలో ఉంటుందో మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలైన ఫౌజీ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును నమోదు చేసి, భారతీయ సినీ ప్రమోషన్లకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజా గణాంకాల ప్రకారం, 'ఫౌజీ' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైన తొలి 24 గంటల్లోనే ఏకంగా 5.33 లక్షల షేర్లు సాధించింది. దీంతో ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధికంగా షేర్ చేయబడిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌గా ఇది కొత్త రికార్డును సృష్టించింది. అభిమానులు ఈ పోస్టర్‌ను భారీ స్థాయిలో షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఒక డిజిటల్ వేడుకలా మార్చేశారు. ఈ రికార్డు ప్రభాస్ డిజిటల్ క్రేజ్‌కు మరో నిదర్శనంగా మారింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈసారి ప్రభాస్ మరో హీరో రికార్డును కాదు, తన సొంత రికార్డునే బద్దలు కొట్టారు. గతంలో 'స్పిరిట్' ఫస్ట్ లుక్ పోస్టర్ 5.19 లక్షల షేర్లతో అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు 'ఫౌజీ' దానిని అధిగమించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో సోషల్ మీడియాలో ప్రభాస్ ఆధిపత్యం మరింత బలపడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పోస్టర్ అభిమానులను అంతగా ఆకట్టుకోవడానికి ప్రధాన కారణం అందులో కనిపించిన ప్రభాస్ లుక్. ఒక వార్ ÷ట్ లో గాయాలతో కూర్చుని ఉన్న ఆ రూపం చాలా క్రేజీగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి అప్‌డేట్‌కు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఫస్ట్ లుక్‌తో వచ్చిన ఈ రికార్డు సినిమా చుట్టూ ఉన్న హైప్‌ను మరింత పెంచింది. ప్రభాస్ అభిమానులతో పాటు, సినీ ప్రేక్షకులు కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియడ్ వార్ డ్రామాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ప్రభాస్ పవర్‌ఫుల్ రోల్ లో తెరకెక్కుతున్న ఈ మూవీ డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, సోషల్ మీడియాలో ఇప్పటికే 'ఫౌజీ' సృష్టిస్తున్న సంచలనం చూస్తుంటే, ఈ సినిమా కోసం అభిమానులు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారో స్పష్టంగా తెలుస్తోంది.

# మరోమారు వార్తల్లో నటి నమిత

## స్లిమ్‌గా మారిన ఫోటోలతో నెటిజన్ల ఆసక్తి



ఒకప్పుడు టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించిన నమిత ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితంలో బిజీగా గడుపుతున్న ఆమె.. తాజాగా తన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు.ఒకప్పుడు బొద్దుగా కనిపించిన నమిత.. ఇప్పుడు పూర్తిగా స్లిమ్‌గా మారి అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నారు. జిమ్‌లో కఠినంగా వర్కౌట్స్ చేస్తున్న వీడియోను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. మీ మనసు ఏదైతే నమ్ముతుందో.. మీ శరీరం దానినే అనుసరిస్తుంది అనే సందేశాన్ని కూడా ఆ వీడియోకు జత చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో అభిమానులు, నెటిజన్లు వరుసగా కామెంట్లు చేస్తున్నారు. ఇంత స్లిమ్‌గా మారారు ఏంటి?, నిజంగా ఇది నమితేనా?, స్టైలిష్ లుక్ అదిరిపోయింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలా మంది ఆమె కొత్త లుక్‌ను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నమిత సినీ ప్రయాణాన్ని పరిశీలిస్తే.. కన్నడ, తమిళ, తెలుగు, హిందీ భాషల్లో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో 'సొంతం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆమె.. 'ఒక రాజు ఒక రాణి', 'ఓ రాధ ఇద్దరు కృష్ణుల పెళ్లి', 'బిల్లా', 'నాయకుడు', 'సింహా', 'మన్యం పులి' వంటి చిత్రాల్లో నటించారు. ముఖ్యంగా బాలకృష్ణ నటించిన 'సింహా' సినిమాలో ఆమె గ్లామర్, నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెళ్లి అనంతరం సినిమాలకు విరామం ఇచ్చిన నమిత గత కొన్నేళ్లుగా పూర్తిగా కుటుంబ జీవితానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే తాజాగా ఆమె ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి సరికొత్త లుక్‌లో కనిపించడంతో.. త్వరలోనే మళ్లీ వెండితెరపై రీఎంట్రీ ఇవ్వబోతున్నారా? అనే చర్చ సినీ వర్గాల్లో మొదలైంది. అయితే దీనిపై నమిత నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# బేబీ బంప్‌తో రెబా మోనికా



తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సామజవరగమన' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మలయాళ ముద్దుగుమ్మ రెబా మోనికా జాన్. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, సహజమైన నవ్వుతో సౌత్ ఇండియాలో ప్రత్యేకమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ నటి, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. థాయిలాండ్‌లోని పుకెట్ బీచ్ రిసార్ట్‌లో రెడ్ కలర్ ప్రింటెడ్ మ్యాక్సీ డ్రెస్ ధరించి, తన బేబీ బంప్‌ను చూపిస్తూ ఆమె దిగిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.ఆ హీరోయిన్ స్ట్రాంగ్ మెసేజ్ పెళ్లి తర్వాత కూడా కెరీర్‌లో దూకుడు: మోడలింగ్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న రెబా మోనికా జాన్ ట్రెడిషనల్ శారీస్ అయినా, మోడ్రన్ వెస్ట్రన్ వేర్ అయినా చాలా స్టైలిష్‌గా క్యారీ చేస్తుంది. ఈమె 2022 జనవరిలో తన చిరకాల మిత్రుడు జోమోన్ జోసెఫ్‌ను వివాహం చేసుకున్నారు. ఇక ఇక పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో ఎంతో యాక్టివ్‌గా ఉంటున్న ఈ బ్యూటీ, తెలుగులో సామజవరగమన తో పాటు మృత్యుంజయ్, మ్యాడ్ స్క్వేర్ వంటి క్రేజీ చిత్రాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంది.ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న రెబా, ద నాకా పుకెట్ రిసార్ట్‌లో వెకేషన్‌ను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తోంది. అక్కడ బీచ్ ఒడ్డున వైబ్రెంట్ రెడ్ ప్రింటెడ్ స్ట్రాపీ మ్యాక్సీ బీచ్ డ్రెస్ ధరించి సరికొత్తగా ఫోటోలకు పోజులిచ్చింది. హై లెగ్ స్లిట్ ఉన్న ఈ డ్రెస్‌లో ఆమె తన మెటర్నిటీ లుక్‌ను ఎంతో కాన్ఫిడెంట్‌గా ప్రదర్శించింది. ఇక ఇక ఆమె ముఖంలో కనిపిస్తున్న ప్రెగ్నెన్సీ గ్లో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. "ప్రెగ్నెన్సీ గ్లో అనేది నిజంగానే అద్భుతం" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

# నాని ప్యారడైజ్‌కు భారీ డిమాండ్



నాచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో భారీ రికార్డ్స్ సృష్టిస్తుంది. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో నాని మరోసారి జతకట్టడంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్‌లో కొత్త రికార్డులు సృష్టిస్తుంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం.. 'ది ప్యారడైజ్' నైజాం థియేట్రికల్ హక్కులను మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ రూ.37 కోట్లకు సొంతం చేసుకుంది. నాని కెరీర్‌లో ఇప్పటివరకు ఏ చిత్రానికీ ఈ స్థాయిలో నైజాం బిజినెస్ జరగకపోవడంతో ఇది రికార్డు డీల్‌గా నిలిచింది. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఓటిటిలోకి బాలన్..ది బాయ్



'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో మలయాళంతో పాటు తెలుగులోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు చిదంబరం. ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బాలన్ - ది బాయ్'. చందు సలీమ్ కుమార్, టొవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఇటీవల విడుదలై పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పడీ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జులై 31 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులోకి రానుంది. హత్య కేసులో జైలుకు వెళ్లిన మహిళ అక్కడ ఓ అబ్బాయికి జన్మనిస్తుంది. శిక్ష పూర్తయి బయటకు వచ్చాక తన గతం గురించి ఎవరికీ చెప్పకుండా మారుపేర్లతో అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఉంటుంది. కల్లోలభరితమైన బాల్యం, ఆ తర్వాత అదృశ్యమైన తన తల్లి కోసం వెతుకుతున్న ఒక టీనేజ్ అబ్బాయి కథగా 'బాలన్ - ది బాయ్' రూపొందింది. మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సినీ ప్రముఖులు సూర్య, నాగచైతన్య తదితరులు ఈ సినిమాపై ప్రశంసలు కురిపించారు.